



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, నవంబర్ 7, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## టిఆర్ఎస్ ఖాతాలోకి మునుగోడు

**పదివేల ఓట్ల ఆధిక్యతతో కూసుకుంట్ల విజయం**

**డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్.. గణనీయమైన ఓట్లు సాధించిన బిజెపి**

వార్తా మిర్రర్, మునుగోడు: తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తిగా ఎదురుచూసిన మునుగోడు ఉప ఎన్నికలో తెరాస సత్తా చాటింది. సమీప ప్రత్యర్థి, భాజపా అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిపై దాదాపు దాదాపు 10వేల ఓట్లకుపైగా మెజార్టీతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించారు. 2, 3 రౌండ్లు మినహాయిస్తే.. తొలి రౌండ్ నుంచి తెరాస అభ్యర్థి ఆధిక్యం ప్రదర్శించారు. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ మునుగోడులో డిపాజిట్ కోల్పోయింది. తెరాస ఘనవిజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. మునుగోడుతో పాటు తెలంగాణ భవన్ వద్ద తెరాస శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు.

### మునుగోడు ఓటమి మోడీకి చెంపపెట్టు

**సిపిఐ కార్యదర్శి కూనం నేని**

2లో

| రౌండ్ | తెరాస | భాజపా | కాంగ్రెస్ | రౌండ్ లీడ్ |
|---|---|---|---|---|
| 1 | 6418 | 5126 | 2100 | 1292(తెరాస) |
| 2 | 7781 | 8622 | 1537 | 841(భాజపా) |
| 3 | 7390 | 7426 | 1926 | 36(భాజపా) |
| 4 | 4854 | 4555 | 1817 | 299(తెరాస) |
| 5 | 6162 | 5245 | 2683 | 917(తెరాస) |
| 6 | 6016 | 5378 | 1962 | 638(తెరాస) |
| 7 | 7202 | 6803 | 1664 | 399(తెరాస) |
| 8 | 6620 | 6088 | 907 | 532(తెరాస) |
| 9 | 7517 | 6665 | 1684 | 852(తెరాస) |
| 10 | 7503 | 7015 | 1347 | 488(తెరాస) |
| 11 | 7214 | 5853 | 1788 | 1361(తెరాస) |
| 12 | 7448 | 5448 | 1828 | 2000(తెరాస) |
| 13 | 6691 | 5346 | 1206 | 1345(తెరాస) |
| 14 | 6612 | 5557 | 1177 | 1055(తెరాస) |
| 15 | 1270 | 1358 | 238 | 88(భాజపా) |




## ఎన్నికల హామీలు 15 రోజుల్లో నెరవేర్చాలి

**ఒక్కొక్క టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఒక బీజేపీ కార్యకర్త సమానం**

**వీరోచితంగా పోరాడిన బిజెపి కార్యకర్తలకు ధన్యవాదాలు**

**దమ్ముంటే టిఆర్ఎస్‌లో చేరిన వారి చేత రాజీనామా చేయించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



వార్త మిర్రర్, హైదరాబాద్: మునుగోడు ప్రజలకు ఉపఎన్నిక సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు 15 రోజుల్లో నెరవేర్చాల్సిందేనని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనమాట్లాడారు. "మునుగోడులో ఎన్ని రకాలుగా బెదిరించినా వీరోచితంగా పోరాడిన భాజపా కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. మునుగోడులో భాజపా అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి 86,480 ఓట్లు (40శాతం) వచ్చాయి. ప్రజా తీర్పును శిరసా వహిస్తున్నాం. తెరాస పార్టీ నాయకులు ఉప ఎన్నికలో గెలిచిన తర్వాత ఎంత విర్రవీగుతున్నారో ప్రజలు గమనిస్తున్నారు. గెలిచిన తర్వాత 15 రోజుల్లో హామీలు నెరవేరుస్తామన్నారు. ఎన్నికలహామీలు సీఎం కేసీఆర్ నెరవేర్చాల్సిందే. కానీ, ఆ విషయం చెప్పకుండా అహంకారంతో మాట్లాడుతున్నారు. ఒక ఉప ఎన్నికలో గెలవగానే ఎగిరెగిరి పడుతున్నారు. ఇతర పార్టీల నేతలు

- మిగతా 2వ పేజీలో

## ధన మదానికి చెంపపెట్టు: మంత్రి కేటీఆర్

**హవాలా డబ్బుతో గెలుపునకు బీజేపీ విఫలయత్నం.. అయినా ఎగిరిన తెలంగాణ ఆత్మగౌరవ బావుటా**

**నరేంద్రమోదీ, అమిత్‌షాకు కీలుబొమ్మ రాజగోపాల్.. సీఆర్‌పీఎఫ్, ఐటీతో మునుగోడుపై దండయాత్ర**

**ఈటల, రాజగోపాల్‌తోనే ఎన్నికలు డబ్బుమయం.. బీజేపీ ధన ప్రవాహానికి హవాలా కింగ్‌పిన్‌లా వివేక్**

**జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు స్వయంగా ప్రధానే వచ్చారు.. ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి మేం వెళ్లకూడదా?**

మునుగోడు ప్రజలు బీజేపీ అధికార, ధన మదానికి చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారకరామారావు అన్నారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు కీలుబొమ్మ మాత్రమేనని విమర్శించారు. కోట్లకొద్దీ హవాలా డబ్బుతో ఉప ఎన్నికలో గెలిచేందుకు బీజేపీ విఫలయత్నం చేసిందని ఆరోపించారు. ఆదివారం మునుగోడు ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 2018 సార్వత్రిక ఎన్నికల తరువాత వచ్చిన హుజూర్‌నగర్, నాగార్జున సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా నల్లగొండ గడ్డపై మొట్టమొదటిసారి 12కు 12 స్థానాలను టీఆర్ఎస్‌కు కట్టబెట్టి ఓటర్లు కొత్త చరిత్ర లిఖించారని కొనియాడారు. పార్టీ గెలుపుకోసం కృషిచేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మును గోడు ఓటర్లు, వామపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయనేందుకు మునుగోడు ఉప ఎన్నికే నిదర్శనమని మంత్రి కేటీఆర్ అన్నారు. అమిత్‌షా, నరేంద్రమోదీ అహంకారం, డబ్బుమదంతో రాజకీయంగా కండ్లు నెత్తికెక్కి పొగరుతో బలవంతపు

- మిగతా 2వ పేజీలో














# గులాబీ సంబురాలు

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు

మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూచుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవాన్ని జరుపుకున్నాయి. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహించి బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచుకున్నారు. తెలంగాణ భవన్ ఎదుట ఆదివారం సంబురాలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపును అధికారికంగా ప్రకటించడంతో తెలంగాణ భవన్ ముందు పెద్ద ఎత్తున టపాసులు పేల్చుతూ, బ్యాండు వాయిద్యాలతో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఖమ్మం, కొత్తగూడెం పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లోనూ బైక్‌ర్యాలీలు నిర్వహించి, స్వీట్లు పంచుకున్నారు. ఖమ్మంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన నాయకులు 'జై కేసీఆర్, జై పువ్వాడ' అంటూ నినాదాలు చేశారు. టీఆర్ఎస్ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు.

## మునుగోడు ఓటమి మోడీకి చెంపపెట్టు

### సిపిఐ కార్యదర్శి కూనం నేని



వార్త మిర్రర్, హైదరాబాద్: మునుగోడు ఉప ఎన్నికలో భాజపా ఓటమి ఒక్క రాజగోపాల్రెడ్డికే కాదు, నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటి తీర్పు అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లోని ముగ్దూం భవన్ వద్ద ఆయన హైదరాబాద్ మీడియాతో మాట్లాడారు. "ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. డబ్బులు ఉన్నాయి, భాజపా అండ ఉంది కాబట్టి గెలవొచ్చని భావించారు. కానీ, ఇవాళ మా నైతిక విజయమని రాజగోపాల్రెడ్డి చెబుతున్నారు. మునుగోడులో భాజపా ఓటమి, తెరాస గెలుపు.. ప్రజాస్వామ్యానికి లభించిన విజయంగా మేం భావిస్తున్నాం. మునుగోడు ఫలితం భాజపా వ్యతిరేక శక్తులన్నింటినీ ఒక తాటిపైకి తీసుకురావడానికి దోహద పడుతుంది.

## ఎన్నికల హామీలు 15 రోజుల్లో నెరవేర్చాలి

భాజపాలో చేరితే, పదవులకు రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరుతున్నాం. దేశవ్యాప్తంగా ఇదే పద్ధతి అవలంభిస్తున్నాం.

**ఆ 12మందితో రాజీనామా చేయించే దమ్ముందా?**

ఇతర పార్టీల నుంచి గెలిచిన 12 మందిని తెరాసలో చేర్చుకున్నారు. వారితో రాజీనామా చేయించి ప్రజా తీర్పుకోరే దమ్ముందా? మునుగోడు గెలుపు కేసీఆర్దా? కేటీఆర్దా? హరీశ్రవుదా? సీపీఐదా, సీపీఎందా? కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డిదా? ఎవరిదో చెప్పాలి. ఒక్క రాజగోపాల్రెడ్డిని ఎదుర్కోవడానికి 16 మంది మంత్రులు, 86 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేస్తే వచ్చింది 11వేల మెజార్టీ. ఒక్కో పోలింగ్ బూతు తెరాస ఎమ్మెల్యే పనిచేస్తే.. భాజపా తరపున కార్యకర్త పనిచేశారు. ఒక్కో తెరాస ఎమ్మెల్యే.. భాజపా కార్యకర్తతో సమానం. ఉప ఎన్నిక వస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. మునుగోడు ఓటమితో భాజపా కార్యకర్తలు నిరుత్సాహపడొద్దు. ఓటమిపై సమీక్ష చేసుకుంటాం. అధికారమే లక్ష్యంగా అభివృద్ధి కోసం పనిచేస్తాం. మునుగోడు ఓటర్లకు ధన్యవాదాలు. మునుగోడు గెలుపు.. కొందరు పోలీసు అధికారులు,మునుగోడు గెలుపు.. కొందరు పోలీసు అధికారులు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ . ఎక్కడా కూడా తెరాస డబ్బులు పట్టుబడకుండా.. పోలీసు వాహనాలు, అంబులెన్సు, ఎమ్మెల్యేల కాన్వాయ్లా ద్వారా డబ్బు తరలించారు. ఉప ఎన్నిక కోసం తెరాస రూ. వెయ్యి కోట్లు పంచింది" అని బండి సంజయ్ ఆరోపించారు.

## నేడు జోడో గర్జన సభ

జోడో యాత్ర ఆదివారం రాత్రి కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడ్‌పగల్ మండలానికి చేరుకుంది. రాహుల్ ఇక్కడే బస చేశారు. సోమవారం జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం ఫతాలపూర్ గేటు నుంచి యాత్ర ప్రారంభించనున్నారు. మేనూరు వరకు 20 కి.మీ. మేర యాత్ర చేస్తారు. మరోవైపు ఈ నెల 2న సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర ఆదివారంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో ముగిసింది. 5 రోజుల పాటు 130 కిలోమీటర్ల మేర నడిచారు. ఇక ఆదివారం అల్లాదుర్గం మండలం రాంపూర్ నుంచి పాదయాత్రను ప్రారంభించి పెద్దశంకరంపేట మండలం కమలాపూర్ వరకు నడిచారు. సాయంత్రం 4 గంటలకు సంగారెడ్డి జిల్లా నిజాంపేటకు వాహనంలో రాహుల్ బయల్దేరారు. అక్కడినుంచి బాచేపల్లి, మహదేవునిపల్లి మీదుగా మాసాన్‌పల్లి వరకు పాదయాత్ర సాగింది. తదనంతరం పెద్దకొడ్‌పగల్ గ్రామానికి వెళ్లారు.

**తెలంగాణలో యాత్ర విజయవంతం**

భారత్ జోడో యాత్ర తెలంగాణలో ఆశించిన దానికంటే ఎక్కువ విజయవంతమైందని రేవంత్ తెలిపారు. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియనంతటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ప్రజలకు.. తమ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఓ దిక్సూచిగా, ఆశాకిరణంలా కనిపిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ విశాల ప్రయోజనాలు కోరుతూ రాహుల్ పాదయాత్ర చేయడం ప్రజల అదృష్టంగా అభివర్ణించారు. రోజూ వివిధ వర్గాల వారు వచ్చి ఆయనను కలుస్తున్నారని చెప్పారు. ప్రజలు రాహుల్‌లో పరిణతి చెందిన నేతను చూస్తున్నారని, ఒక పరిష్కార మార్గంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. జోడో యాత్రలో భాగంగా ఆదివారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం కమలాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌లో ప్రజలు నెల్సన్ మండేలాను చూస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ సృష్టిస్తున్న గందరగోళం నుంచి విముక్తి కలిగించేందుకే రాహుల్ భారత్ జోడో పేరిట పాదయాత్ర చేపట్టారని వివరించారు. ఈ యాత్ర క్విట్ ఇండియా ఉద్యమం సరసన నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి యాత్ర తాను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానని రేవంత్ చెప్పారు. అలుపెరగని యాత్రలో యువత, వృద్ధులు, మహిళలు రాహుల్‌తో పోటీపడి నడవడం గొప్ప విషయంగా అభివర్ణించారు. టీఆర్ఎస్, బీజేపీకి అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని విమర్శించారు. కేసీఆర్ పాలన లో తెలంగాణ అవినీతిమయంగా మారిందని విమర్శించారు. మోదీ, అమిత్ షా కులాలు, మతాలు, భాషల పేరిట దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ పాదయాత్ర చేయకుండా ఈడీ, ఐటీలతో కేంద్రం బెదిరింపులకు పాల్పడిందని ఆరోపించారు. ఆయన్ను లొంగదీసుకోవాలని మోదీ, అమిత్‌షా ఎన్ని ప్రయత్నాలు చేసినా జోడో యాత్ర ఆగలేదని స్పష్టం చేశారు. పాదయాత్ర చేస్తే ప్రాణాలకు ముప్పు ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినా రాహుల్ వెనక్కుతగ్గలేదని తెలిపారు. విలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మం త్రి సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఎంపీలు ప్రభాకర్, మధుయాష్కి, మాజీ ఎమ్మెల్యే సంపత్ పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ఆధిక్యం 10,309

నల్లగొండ, నవంబరు 6: భారత్, పాక్ మధ్య టీ20 తరహాలో సాగిన మునుగోడు మ్యాచ్ ముగిసింది! ఫలితం తేలినా.. మ్యాచ్ 'టై'గా ముగిసినట్టు ఎవరికీ పూర్తి సంతృప్తి దక్కలేదు! కారు గెలిచింది. కానీ, బేజారు మిగిలింది! గెలుపుతో ఇక హుషారే అనుకున్న కాషాయ పార్టీకి కషాయం తాగినట్లయింది! రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులుగా ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నికలో అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10,309 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ కోల్పోయారు. టీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ జిల్లాలో జరిగిన మూడో ఉప ఎన్నిక ఇది. నాగార్జున సాగర్, హుజూర్ నగర్‌లలో గెలిచినట్టే మునుగోడులోనూ గులాబీ గుబాళించింది! ఒకప్పుడు కాంగ్రెసకు కంచుకోట అయిన నల్లగొండ జిల్లాలో టీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టింది! ఇందుకు ప్రధానంగా వామపక్షాలతో పొత్తు కలిసి వచ్చింది. కమ్యూనిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న మర్రిగూడెం, నాంపల్లి మండలాల్లో భారీ ఆధిక్యం దక్కడంతో టీఆర్ఎసకు విజయం ఖాయమైంది. నిజానికి, జాతీయ స్థాయిలో కాంగ్రెసతో కలిసి కమ్యూనిస్టులు జట్టు కట్టినా.. అందరి కంటే ముందే అడుగు ముందుకు వేసి కమ్యూనిస్టులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజయవంతమయ్యారు. ఆయన ముందస్తు వ్యూహమే టీఆర్ఎస్ విజయంలోనూ కీలక పాత్ర పోషించింది.

**అంచనాలకు భిన్నంగా..**

ప్రతి రౌండ్ ఫలితాలు అంచనాలకు భిన్నంగా వెలువడ్డాయి. తొలుత చౌటుప్పల్ మండలం ఫలితాలు వెలువడ్డాయి. ఇక్కడ బీజేపీకి కనీసం ఆరేడు వేల మెజారిటీ వస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకున్నారు. కానీ, మొదటి రౌండ్‌లో టీఆర్ఎసకు ఆధిక్యం వచ్చింది. ఆ తర్వాత రెండు, మూడో రౌండ్లలో బీజేపీకి ఆధిక్యం వచ్చినా.. అది అతి స్వల్పమే. మూడు రౌండ్లు ముగిసిన తర్వాత కూడా టీఆర్ఎస్ స్వల్ప మెజారిటీ సాధించింది. నిజానికి, రెండు, మూడు రౌండ్లలో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించడంతో తర్వాతి రౌండ్లపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరికి, పదో రౌండ్‌లో చండూరు మునిసిపాలిటీ ఓట్ల లెక్కింపు వచ్చినప్పుడు బీజేపీదే హవా కొనసాగుతుందని అంతా అంచనా వేశారు. దాంతో, చివరి వరకూ నువ్వా నేనా అన్నట్లు సాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావించారు. కానీ, మొత్తం 15 రౌండ్లలో కేవలం మూడు రౌండ్లలోనే బీజేపీ స్వల్ప ఆధిక్యాన్ని ప్రదర్శించింది. చండూరు మునిసిపాలిటీలో టీఆర్ఎసకు మెజారిటీ రావడంతోనే బీజేపీ నేతలు ఆశలు వదులుకున్నారు. ఇక, సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, మర్రిగూడ, గట్టుప్పల్ వంటి కమ్యూనిస్టు కంచుకోటలు, గ్రామీణ ప్రాంతాల్లో భారీ మెజారిటీ రావచ్చని టీఆర్ఎస్ నేతలు అంచనా వేసుకున్నారు. కానీ, అంచనాలకు భిన్నంగా ఏ రౌండ్‌లోనూ మెజారిటీ వెయ్యి దాటలేదు. వామపక్షాలు బలంగా ఉన్న సంస్థాన్ నారాయణపురం మండలంలో మంచి మెజారిటీ సాధిస్తామని అంచనా వేసుకుంటే, అక్కడ టీఆర్ఎసకు వచ్చిన మెజారిటీ కేవలం 1,754 ఓట్లు మాత్రమే. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. 11 రౌండ్లు పూర్తయినా మెజారిటీ 5000 మార్కు దాటకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. అయితే, 12వ రౌండ్‌లో మర్రిగూడ మండలంలో టీఆర్ఎసకు ఒక్కసారిగా రెండు వేల ఆధిక్యం లభించడంతో ఆ పార్టీ నేతలు విజయం ఖాయమని భావించి ఊపిరి పీల్చుకున్నారు.

**కోరి తెచ్చుకున్న కొరివి...**

ఉప ఎన్నికను ఉద్దేశపూర్వకంగా తీసుకొచ్చిన పార్టీలకు ఎదురు దెబ్బలు తప్పట్లేదు. హుజూరాబాద్ ఉప ఎన్నికను టీఆర్ఎస్ తీసుకొచ్చింది. అక్కడ ఆపార్టీ ఓటమి పాలైం ది. ఇక, మునుగోడు ఉప ఎన్నికను బీజేపీ ఏరి కోరి మరీ తెచ్చుకుంది. ఇక్కడ బీజేపీకి పరాభవం తప్పలేదు. కాగా, తమ పరాభవానికి ఎన్నికల కమిషన్‌ను తప్పుబట్టారు బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్. ఆయన వైఖరి అనుమానాస్పదంగా ఉందని, ఫలితాలను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని ఆరోపించారు. అదే సమయంలో, మునుగోడులో ఓడిపోయినా ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని భావిస్తున్న బీజేపీ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందే మరో ఉప ఎన్నికను తీసుకొచ్చేందుకు పావులు కదుపుతోందనే అభిప్రాయం ఆ పార్టీలో బలంగా వినిపిస్తోంది. ఇక, కారును పోలిన గుర్తులు ఈసారి కూడా టీఆర్ఎస్ మెజారిటీకి గండికొట్టాయి. రోడ్డు రోలర్, రోటీ మేకర్, చెప్పుల గుర్తులకు ఆరు వేల పైచిలుకు ఓట్లు వచ్చాయని, ఆ మేరకు టీఆర్ఎస్ మెజారిటీకి గండి పడిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

# ధన మదానికి చెంపపెట్టు: మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికను తెలంగాణ ప్రజలపై, మునుగోడు ప్రజలపై రుద్దారని ధ్వజమెత్తారు. మునుగోడు ప్రజానీకం వాళ్లిద్దరి అహంకారానికి చెంపపెట్టువంటి తీర్పు ఇచ్చిందని అన్నారు. ఈ గెలుపు ద్వారా మునుగోడు ప్రజలు తమ ఆత్మగౌరవమే కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ బావుటాను ఎగురవేశారని ప్రశంసించారు. మునుగోడు ప్రజలు గుద్దిన గుద్దుతో ఎన్నికలు రుద్దినవాళ్లకు చక్కరొచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాలను గౌరవించాలనే ఇంగితం లేకుండా తొమ్మిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చడమే కాకుండా తెలంగాణలో కూడా ఈ క్రూరమైన రాజకీయ క్రీడకు బీజేపీ తెరలేపిందని విమర్శించారు. ఈ కుట్ర వెనుక అమిత్‌షా, మోదీ ఉన్నారనే విషయం తెలిసే చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు తమ తీర్పుతో వారి అధికార మదా న్ని, అహంకారాన్ని తొక్కివేశారని అన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థికి ఇంకా భారీ మెజార్టీ రావాల్సివున్నా, అక్కడ బీజేపీ అనేక అడ్డదారులు తొక్కి అధికార దుర్వినియోగానికి పాల్పడటంతో కాస్త తగ్గిందని చెప్పారు. బీజేపీ ఢిల్లీ నాయకత్వం, గల్లీ నాయకత్వం ఢిల్లీ నుంచి వచ్చిన డబ్బు సంచులతో, మద్యంతో అడ్డదారిలోనైనా ఓటర్లను ప్రలోభపెట్టి గెలవాలని చూసిందని విమర్శించారు. ఎన్నికలను ధనమయంచేసి జనం గొంతునొక్కే ప్రయత్నం బలంగా చేసిందని మండిపడ్డారు.

**బీజేపీ కోట్లకొద్దీ ధన ప్రవాహం**

ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైన మరుక్షణమే కోటి రూపాయలతో దొరికింది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అనుచరుడై కరీంనగర్ కార్పొరేటర్ భర్త చొప్పరి వేణు అని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. 'బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పీఏ శ్రీనివాస్ రూ.90 లక్షలతో దొరికింది నిజం కాదా? గుజరాత్ నుంచి వివేక్ హవాలా మార్గంలో రూ.2.5 కోట్లు తెప్పించి దొరికింది నిజం కాదా? నేను ఆషామాషీగా ఈ విషయాలు చెప్పటం లేదు. పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నా. వివేక్ కింగ్‌పిన్‌లా వ్యవహరిస్తూ గతంలో ఈటల రాజేందర్‌కు, ఇప్పుడు రాజగోపాల్‌రెడ్డికి ఆయన కంపెనీ నుంచి రూ.75 కోట్లు పంపిన మాట వాస్తవం కాదా? పార్టీ మారంగానే రాజగోపాల్ కంపెనీ ఖాతాల్లోకి రూ.75 కోట్లు ప్రవహించింది నిజం కాదా? రూ.75 కోట్లు బదిలీ చేయడమే కాకుండా వివేక్ అనుచరుడు మణికొండలో రూ.కోటితో పట్టుబడింది నిజం కాదా? జమునా హేచరీస్‌కు రూ.25 కోట్లు వివేక్ ట్రాన్స్‌ఫర్ చేసింది నిజం కాదా? వివేక్ ఒక హవాలా ఆపరేటర్ మాదిరిగా అక్కడ రూ. 25కోట్లు, ఇక్కడ రూ.75 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎవరికోసం ఇంత సొమ్ము ఇస్తున్నారు? రాజ్‌గోపాల్‌రెడ్డికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ నుంచి రూ.5.25 కోట్లు మునుగోడులోని ఓటర్లకు, బీజేపీ నాయకుల బ్యాంక్ అకౌంట్లకు డైరెక్ట్‌గా ట్రాన్స్‌ఫర్ చేసిన మాట వాస్తవం కాదా? ఈ అంశంపై మేం ఎన్నికల సంఘానికి లిఖితపూర్వకంగా ఆధారాలతో ఫిర్యాదు చేసినా బీజేపీ నేతలు ఢిల్లీలో ఎన్నికల సంఘంపై ఒత్తిడి తెచ్చి ఈసీ ప్రేక్షకపాత్ర వహించేలా చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఒకటి రెండు కాదు.. వారు చేసిన అధికార దుర్వినియోగం, విచ్చలవిడితనం పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు. టీఆర్ఎస్ డబ్బు పంపిణీ చేస్తున్నదనే ఆరోపణతో 15 సీఆర్‌పీఎఫ్ కంపెనీల బలగాలు, 40 ఐటీ బృందాలను మునుగోడుపై దండయాత్రకు పంపారని ఆరోపించారు.

**మెజార్టీపై మేమూ ఆరోపణలు చేయగలం**

ఎన్నికల కమిషనే తొలగించిన రోడ్డు రోలర్ గుర్తుతోపాటు కారును పోలిన గుర్తులను మళ్లీ బలవంతంగా తీసుకొచ్చారని మంత్రి కేటీఆర్ విమర్శించారు. టీఆర్ఎస్ గుర్తును పోలిన ఆ గుర్తులకు సుమారు 6 వేల ఓట్లు పడ్డాయని, లేకపోతే టీఆర్ఎస్‌కు 17 వేల ఓట్ల మెజార్టీ వచ్చేదని చెప్పారు. ఓడిపోయిన వెంటనే నెపాలు వేయడం, నిందలు మోపడం, చిల్లరమల్లర మాటలు మాట్లాడటం బీజేపీకి అలవాటేనని మండిపడ్డారు. 'ఈవీఎంలను మేనేజ్ చేయొచ్చని, ఫలితాలను తారుమారు చేస్తామని ఢిల్లీ నుంచి వచ్చిన బీజేపీ బ్రోకర్లు స్పష్టంగా చెప్తున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేశారని, గుర్తులను తారుమారు చేయటంవల్లనే టీఆర్ఎస్‌కు మెజార్టీ తగ్గిందని మేం కూడా ఆరోపణలు చేయగలం' అని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఎవరి ఆధీనంలో ఉంటదనే కనీస జ్ఞానం కూడా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి లేకపోవటం బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఈసీ పనిచేస్తున్నదని, దానిని కూడా తిడుతున్నారంటే.. మోదీని తిట్టినట్టేనని అన్నారు. కాంట్రాక్టులు, కాసులు ఇచ్చి తెలంగాణలో ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కేందుకు బీజేపీ ప్రయత్నించినా.. టీఆర్ఎస్ జైత్రయాత్రను ఆపలేకపోయిందని ఎద్దేవా చేశారు.

**మోదీ రావచ్చు.. మేం వెళ్తే తప్పా?**

చిన్నపాటి జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం స్వయానా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతోపాటు కేంద్ర మంత్రులు, బీజేపీ కేంద్ర నాయకత్వం అంతా వచ్చి ప్రచారం చేశారని, ఒక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తాము వెళ్తే తప్పేంటని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. వాళ్లు చేస్తే సంసారం, వేరేవాళ్లు చేస్తే వ్యభిచారమా? ఇదెక్కడి నీతి? అని నిలదీశారు. ఎన్నికల్లో ఓటమి సహజమని, దాన్ని అంగీకరించే దమ్ము, హుందాతనం ఉండాలని వ్యాఖ్యానించారు. గతంలో దుబ్బాక, హుజూరాబాద్‌లో తాము ఓడిపోయినప్పుడు హుందాగా ఒప్పుకొన్నామని, ఆ స్థితప్రజ్ఞత టీఆర్ఎస్‌కు ఉన్నదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ఇంగితం, సంస్కారం బీజేపీకి లేవని విమర్శించారు.

**ఓటమి భయంతోనే దాడులు**

ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ ప్రచారం వాళ్లు చేసుకొంటూ వెళ్లాలని మంత్రి కేటీఆర్ అన్నారు. బీజేపీ మాత్రం మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆరోపించారు. రాజగోపాల్‌రెడ్డిని కొన్ని గ్రామాల్లో ప్రజలు ఛీత్కరించి తరిమికొట్టారని, దాన్ని తట్టుకోలేక పలివెల గ్రామంలో కెలికి కయ్యం పెట్టుకొని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై రాళ్ల దాడికి పాల్పడ్డారని విమర్శించారు. 'పలివెలలో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్‌తో పాటు 12 మంది టీఆర్ఎస్ కార్యకర్తలను రక్తం వచ్చేలా కొట్టారు. మళ్లీ తెల్లారేసరికి బీజేపీ వాళ్లనే కొట్టినట్లు డ్రామాలు ఆడారు. ఈటల రాజేందర్ స్వయంగా మీడియా ముందు డ్రామాలు వేశారు. ఇక బండి సంజయ్ అనే తొండి మనిషైతే మునుగోడులో ఏదో జరిగిపోయిందని, ఆగమేఘాల మీద వెళ్లి ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తానని చెప్పి అర్ధరాత్రి బయలుదేరారు. ఎందుకీ చిల్లర డ్రామాలు? ఇంతకంటే దిగజారుడు రాజకీయం ఎక్కడైనా ఉంటుందా?' అని నిలదీశారు.

# టీఆర్ఎస్ వెంటే తెలంగాణ సమాజం

(మొదటి పేజీ తరువాయి)

మునుగోడు ప్రజలు చైతన్యానికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, బీజేపీ కుట్రలకు మధ్య జరుగుతున్న పోరాటంలో టీఆర్ఎస్ పక్షాన నిలిచిన మునుగోడు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ మునుగోడులో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని అక్కున చేర్చుకొని నియోజకవర్గ ప్రజలపై బలవంతంగా ఉప ఎన్నికను రుద్దిందని నిప్పులు చెరిగారు. కాషాయ మూకల అహంకారాన్ని మునుగోడు ప్రజలు అణచివేశారని పేర్కొంటూ.. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు.

**దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాంది**

మునుగోడులో టీఆర్ఎస్ విజయం.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశరాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాందీవాచకమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ నాయకత్వం దేశానికి కొత్త దశ, దిశ అందిస్తుందని ఈ ఉప ఎన్నిక ద్వారా ప్రజలు సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వానికి అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారనడానికి ఈ విజయం మరో నిదర్శనమని తెలిపారు. అధికారం, డబ్బు, ప్రలోభాల కంటే ప్రజాస్వామ్యం గొప్పదని మునుగోడు ప్రజలు చాటిచెప్పిన వైనం చరిత్రాత్మకమన్నారు. తెలంగాణకు కావాల్సింది విద్వేషం, విషం కాదని.. అభివృద్ధి, సంక్షేమమేనని మునుగోడు ప్రజలు స్పష్టం చేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన నాయకత్వ స్ఫూర్తితో ఈ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా పనిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మునుగోడులో టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన సీపీఐ, సీపీఎంకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

# 'ప్రాణహిత-చేవెళ్ల' ప్రాణం తీసిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద మొత్తంలో కబ్జా చేస్తున్న ఆయన పేదల భూములనూ వదలడం లేదని ఆరోపించారు. మద్యం అమ్మి రాష్ట్రాన్ని నడిపించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉండి లేని చందంగా తయారైందని విమర్శించారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించేందుకు ప్రజల పక్షాన వైఎసఆర్‌టీపీ నిలబడుతుందని, అవకాశమిస్తే వైఎసఆర్ సంక్షేమ పథకాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తానని ఆమె హామీ ఇచ్చారు.



# పంచాక్షరి యాగాన్ని నిర్వహించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ దంపతులు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు శ్రీకృష్ణ యాదవ సంఘము ఆధ్వర్యంలో మల్లన్న దేవాలయం వద్ద పంచాక్షరీ యజ్ఞాని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘము అధ్యక్షుడు తోట కలమ్మ గిరియదవ్ దంపతులు పాల్గొన్నారు అలాగే యాదవ సంఘము దంపతులు ముక్కెరి అంజమ్మ కృష్ణయ్య ,తోట పార్వతమ్మ జంగయ్య ,తోట సువర్ణ & మల్లేష్,ముక్కెరి వసంత & వెంకటేష్,తోట సునీత కృష్ణ,ముక్కెరి లాస్య & వెంకటేష్, తోటశిరిష & నందు, కావాటి లక్ష్మీ కొండల్ ,శ్రీపాతి పుష్పలత & వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు అలాగె మహిళలు తోట చంద్రకళ, బైకని నిర్మల,తోట లక్మమ్మ,బైకని రజిత ,తోట సంతోష, జల్లెల అశ్విని.ఉప్పల రాములు ,తోట శ్రీనివాస్ ,టిల్లు యాదవ్, తోట శివ యాదవ్,తోట నరేష్ యాదవ్,ముక్కెరి ప్రవీణ్ ,ముక్కెరి శ్రీకాంత్, తోట శివ,జల్లెల శివ, తోట శ్రీను ,తోట నర్సింహా, బైకని నర్సింహా, కావాటి వెంకటేశ్,తోట శ్రీను,దుడ్డు చింటూ, దుడ్డు సురేష్,ముక్కెరి మణికంఠ,జక్కుల మహేష్ యాదవ్ మరియు చిన్నారులు పాల్గొన్నారు





## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్

### పోలేపల్లి ఎంపీటీసీ కుమార్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంతుక వెంకటయ్య తల్లి జంతుక బాలమ్మ ఇటీవల మరణించడం జరిగింది ఆ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ మనటేరింగ్ కమిటీ మెంబర్ నేనావత్. పత్య నాయక్, ఆమనగల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఆమనగల్ ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పోలేపల్లి ఎంపీటీసీ ధోనాదుల కుమార్, మాజీ సర్పంచ్ చుక్కమ్మ లాలయ్య, నర్సిరెడ్డి, సైదులు, వెంకటయ్య గౌడ్, నవీన్, అరుణ్, సాయిబాబు, చంద్రమౌళి, ఆంజనేయులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ పథకాలే మునుగోడు గెలుపుకు కారణం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు గెలుపు దేశ రాజకీయాలకు మలుపు**

**టీఆర్ఎస్ రాష్ట నేత గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : మునుగోడు గెలుపు దేశ వ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు మలుపు అని టీఆర్ఎస్ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మునుగోడు లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలను దేశ ప్రజలు ఆసక్తిగా చూస్తున్న తరుణంలో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుకు ప్రధానంగా రైతు భీమా, రైతు బంధు, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, షాది ముభారక్, కళ్యాణలక్ష్మి లాంటి కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే ఈ గెలుపుకు ప్రధాన కారణం అని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ గెలుపు బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక మార్పు అనే అనొచ్చని హితవు పలికారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రజలు టిఆర్ఎస్ వైపే మొగ్గు చూపరాని, స్వామీజి లాంటి ఎంత మంది వచ్చినా తెలంగాణలో బిజెపి ఆటలు సాగవన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగిన ప్రజల ఆదరణ టిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని,తమ వాపును చూసి బలుపు అనుకుంటున్నారని బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపరీతమైన డబ్బులు,మద్యంతో గెలవాలని చూసిన బీజేపీకి ప్రజలు భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయాని, దానికి మునుగోడు పలితమే నాంది అని గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గోరంటి శ్రీను సింగిల్ విండో డైరెక్టర్ నాగుల్ నాయక్, జె ఎస్ ఆర్ యువసేన యువ నాయకుడు వరికుప్పల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎంపిటిసి సురమాల్ల సతయ్యను పరామర్శించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి హైదరాబాద్ ఆవేర్ గ్లోబల్ హాస్పిటల్ లోని అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నాగిల్ల మాజీ ఎంపిటిసి సురమల సత్తయ్య కి పరామర్శించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈనావెంట వరుణ్, జగన్, మహేష్, పాల్గొన్నారు

## నారాయణపూర్ లో ఫలించని టిఆర్ఎస్ వ్యూహాలు.

### బిజెపి ఆదరించిన సంస్థన్ ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ లో టిఆర్ఎస్ చుక్కెదురు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర మంత్రి. ఒక ఎమ్మెల్యే. మాజీ ఎమ్మెల్సీ. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలు. నారాయణపూర్ లో కుల సమావేశాలు నిర్వహించిన దళితవాడ భోజనాలు చేసిన కులానికి ఒక సమ్మేళనం నిర్వహించిన విందులో వినోదాలు కార్యక్రమాలు చేపట్టిన నారాయణపూర్ గ్రామ ప్రజలు టిఆర్ఎస్ ను ఆదరించలేదు. 500 పై చీలుకు ఉన్న బిజెపి ఓటర్లు ఈ ఎన్నికల్లో 22వేల ఓట్ల పైచిలుకు సాధించుకుంది. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి స్థానిక నాయకుల కృషితో గ్రామ ప్రజలతో మమేకమై ప్రజల్లో కలిసి ప్రచారం నిర్వహించి నారాయణపూర్ లో ముందంజలో ఉన్నారు.





## అర్ధనారిశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం లోని చంద్రయన్ బోర్డ్ లోని శ్రీ అర్ధనారీశ్వర దేవాలయ ద్వితీయ వార్సికోస్తవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. గన్నోజు సత్యం ,రమేష్ గౌడ్,శేఖర్. రమేష్ ,కొండల్, జగన్, మల్లయ్య. రామదాసు,తిరుపతయ్య మోహన్, కిరణ్,బాలకృష్ణ, పాల్గొన్నారు

# సంక్షేమ పాలనకే మునుగోడు ఓటర్లు జై కొట్టారు



### కప్పాటి పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 06 : టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోమటి రాజగోపాల్ రెడ్డిని వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులను ఎరగావేసి తనచే రాజీనామా చేయించి అవసరం లేని అనవసరమైన ఉప ఎన్నికలు తెచ్చిన బీజేపీ పార్టీ ఆపార్టీ నాయకులు అబద్ధాలు అసత్య వాగ్దానాలు చెప్పినా కుట్రలు, కుతంత్రాలతో అప్రజాస్వామ్యంగా వ్వవరించినా అక్రమాలకు పాల్పడ్డా ముఖ్యమంత్రి కెసిఆర్ సమర్ధవంతమైనపాలనకు,ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు మునుగోడు ప్రజలు పట్టం కట్టారు. కమలం నేతల కుట్రలకు,కుతంత్రాలకు తెలంగాణలో తావులేదని టిఆర్ఎస్‌కు తిరుగులేదని మరోమారు నిరూపించారు. టిఆర్ఎస్ పార్టీయే మా పార్టీ అని మునుగోడు ప్రజలు నిష్కర్షగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ఆశలకు, అభివృద్ధికి ప్రతినిధి టీఆర్ఎస్ పార్టీ అని మునుగోడు ప్రజలు ప్రతిపక్షాలకు తెలియజేసారు. భారతీయ జనతా పార్టీ ఏరి,కోరి తెచ్చుకొన్న ఉప ఎన్నికలు, మునుగోడు ప్రజలు ఎగిరెగిరి బుద్ధి చెప్పారు అని పాండురంగా రెడ్డి అన్నారు.మాకు ఇంతటి అద్భుత విజయాన్ని చేకూర్చిన మునుగోడు ఓటర్లకు పాండురంగా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.



## తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుదు రఘునాథుని కలిసిన తెలంగాణ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఎర్రోళ్ళ రాఘవేందర్ హైద్రాబాద్ లో తెలంగాణ హై కోర్టు బార్ అసోసియేషన్ (టిహెచ్‌సిఏఏ) అధ్యక్షులు రఘునాథ్ ని మర్యాద పూర్వకంగా కలసి బుద్ధ విగ్రహం మెమెంటో అందజేసిన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్

# వనస్థలి జింకల పార్క్‌లో కార్తీక మాస వనభోజనాలు

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 06 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వనస్థలిపురంలోని మహావీర్ హరిణి వనస్థలి జింకల పార్క్ లో కౌండిన్య (గౌడ) ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెరాస పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కార్తీకమాసంలో వచ్చు వనభోజనాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జాతీయ గౌడ్ సంఘం అధ్యక్షులు నాగేశ్వరావు చెన్నగోని శ్రీధర్ గౌడ్ పండాల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ ధనరాజ్ గౌడ్ బోయపల్లి శేఖర్ గౌడ్ మూల కిరణ్ గౌడ్ నిర్వహకులు కౌండిన్య ప్రతినిథులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కాసాని సురేష్ గౌడ్ ఉప్పాల సాంబశివరావు, కొనకాల రమణ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, రాఖీ గౌడ్ విజయ లక్ష్మి కరుణ తదితరులు పాల్గొన్నారు



# నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం యువకులు

మిర్యాలగూడ వార్తమిర్రర్ :బిఎల్ఆర్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని బండి ఫంక్షన్ హాల్ లో ఆదివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం 12వ రోజు నిర్వహించుకోవడం జరిగింది. మాల ధారణ స్వాములకు నిత్య అన్నప్రసాద కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆకర్షితులై వారు బండి కన్వెన్షన్ హాల్ కు విచ్చేసి మహా అన్నప్రసాద కార్యక్రమ సేవ లో పాలుపంచుకొని వారి స్వయంగా అందరికీ అన్నప్రసాదాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముస్లిం సోదరులు మాట్లాడుతూ బత్తుల లక్ష్మారెడ్డి కుల మతాలకతీతంగా చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు మేము ఆకర్షితులమై వారు చేస్తున్నటువంటి సేవలో పాలుపంచుకో వాలని సదుద్దేశంతో ఈరోజు ఇక్కడికి రావడం జరిగిందని బిఎల్ఆర్ షాదీ ముబారక్ కార్యక్రమంతో ముస్లింలలో ఉన్నటువంటి పేద ముస్లిం సోదరీమణుల వివాహాలకు షాదీ ముబారక్ కిట్లను అందిస్తూ, ఏ సహాయం అవసరమైన తక్షణమే స్పందిస్తూ మమ్ములను ఆదుకుంటున్నటువంటి అన్నదాత బిఎల్ఆర్ అని అదేవిధంగా ప్రతి రంజాన్ పండుగకు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా లు ఇవ్వడం అదేవిధంగా అదేవిధంగా మసీదులకు ఫ్రీజర్లు ఇవ్వడం మదర్స అభివృద్ధిలకు ఆర్థిక సహాయం చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను బిఎల్ఆర్ మా కోసం



చేస్తున్నారని హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో ముందుకు వెళుతున్న బిఎల్ఆర్ బాటలో ముస్లిం సోదరులు ఉంటారని వారు ఎలాంటి సేవా కార్యక్రమానికి పిలుపునిచ్చిన మేము ముందు వరుసలో ఉంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం యువకులు మత పెద్దలు కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, రుణాల్ రెడ్డి, మహమ్మద్ జానీ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## మంత్రి గంగుల కమలాకర్‌పై విజయం సాధించిన బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రి గంగుల కమలాకర్ ని నారాయణపూర్ కు నియమించారు ఎంపీటీసీ టూ లో ప్రచారాలు నిర్వహిస్తూ ఎన్నో ఎత్తుకు పైఎత్తులు వేసిన సామాన్య బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి మంత్రి గంగుల కమలాకర్ నీ రాజకీయంగా చిత్తు చేశారు మంత్రి గ్రామంలో ఎన్ని సమావేశాలు సమ్మేళనాలు విందులు వినోదాలు నిర్వహించిన లింగ స్వామి మాత్రం బిజెపి క్యాడర్ ని వెంటేసుకొని ప్రజలతో మమేకమై టిఆర్ఎస్ వాగ్దానాలు బూటకమని బిజెపి చేస్తున్న ధర్మ యుద్ధానికి మద్దతు కావాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించి నారాయణపూర్ గ్రామంలో బిజెపిని ముందంజలో వచ్చాడని చెప్పొచ్చు. మంత్రి కమలాకర్ పై విజయం సాధించాడని చెప్పవచ్చు.



## రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పట్టం కట్టిన మునుగోడు ఓటర్లు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : మునుగోడు ఎన్నికలలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి మండలం రేవల్లి, తుమ్మలపల్లి గ్రామాల్లో కారు గుర్తుకే భారీ మెజార్టీ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నడు లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వందలాది అభివృద్ధి , సంక్షేమ పథకాలకు పట్టం కట్టారు మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం రేవల్లి, తుమ్మలపల్లి గ్రామాలలో ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయానికి కసిరెడ్డి తో కలిసి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, ప్రజాప్రతినిధులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ

## మునుగోడు గడ్డపై గులాబీ జెండా రెపరెపలు



రంగారెడ్డి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నిక లో మునుగోడు నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని దాదాపు 11 వేల మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేసిన టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట జనార్ధన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయానికి దోహదపడ్డాయని బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చలవిడిగా డబ్బులు మద్యం పంచినా కూడా మునుగోడు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని జనార్ధన్ తెలిపారు

## కెసిఆర్ ను ఆశీర్వదించి జాతీయ పార్టీగా బిఆర్ఎస్ పార్టీకి స్వాగతం పలికిన మునుగోడు ప్రజలు

### సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో నీ సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు అందాలనే లక్ష్యంతో మునుగోడు ఓటర్లు. టిఆర్ఎస్ గెలుపుకు కృషిచేసి కెసిఆర్ ను ఆశీర్వదించి జాతీయ పార్టీగా బిఆర్ఎస్ కు స్వాగతం పలికారని అన్నారు ఇక బిఆర్ ఎస్ దేశ రాజకీయాల్లో గెలవాలని దళిత బంధు కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్ రైతు బంధు రైతు బీమా చేనేత భీమా ప్రతి సంక్షేమ పథకం దేశవ్యాప్తంగా చేపట్టాలని అన్నారు



## ఆమనగల్లో అంబరానంటిన టిఆర్ఎస్ పార్టీ మునుగోడు గెలుపు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ గెలిచిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యువకులు ఆనందంలో మునిగి తెలియాడారు

# చట్టాలపై అవగాహన పెంచుకుని, నేర రహిత సమాజం కోసం కృషి చేయాలి

### జిల్లా న్యాయమూర్తి వి.బాల భాస్కర్‌రావు



యాదాద్రి వార్త మిర్రర్ : ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకొని, సమాజంలో నేరాలు జరగకుండా చూడాలని జిల్లా న్యాయమూర్తి, భువనగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బాల భాస్కర్ రావు కోరారు. ఆదివారం మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా న్యాయ సేవల గురించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని జిల్లా లో మొదటి సదస్సు అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యా హక్కు చట్టం–2009 ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పిల్లలచేత పనులు చేయిస్తే చట్ట ప్రకారం లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల జైలుశిక్ష విధిస్తారని ఆయన తెలిపారు. పిల్లలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయని,వాటి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పిల్లలను ఆడ,మగా అని వివక్ష లేకుండా పెంచాలని ఆయన కోరారు. వంద రూపాయల విలువ కంటే ఎక్కువ భూమిని కొనుగోలుకు,ధరణి పోర్టల్ ద్వారా తహసిల్దార్ కార్యాలయం లో మాత్రమే క్రయ విక్రయాలు జరుపాలని ఆయన కోరారు. భూముల సమస్యలను కోర్టు ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని ఆయన కోరారు. వయో వృద్ధుల సంరక్షణ చట్టం –2007 ప్రకారం వారి తల్లిదండ్రుల బాగోగులు పిల్లలు తప్పనిసరిగా చూడాలని ఆయన కోరారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఒకరు ఎక్కువ,ఒకరు తక్కువ కాదని ఆయన అన్నారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, అందుకు న్యాయ విజ్ఞాన సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం చట్టాలపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పారా లీగల్ వాలంటీర్లు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లికార్జున్, భువనగిరి రూరల్ ఎస్ఐ రాఘవేందర్, ఎంపిటిసి సామల వెంకటేష్,ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, వార్డు సభ్యులు కట్కూరి వేణు గౌడ్ బొబ్బల మీనా రెడ్డి గుమ్ముల గణేష్ ఎర్ర మహేష్ చిగురుపల్లి మంగమ్మ కళ్లెం ఇందిరా పసల ఆరోగ్యమ్మ ప్యానల్ అడ్వకేట్ శంకర్, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేష్, కానుగంటి శ్రీశైలం, మాటూరి బాలేశ్వర్, మండల న్యాయ సేవాధికార సంస్థ బాధ్యులు నర్సింహ్మారావు, విబికె పద్మ, అంగన్వాడీ కార్యకర్త విజయలక్ష్మి, సూపర్వైజర్లు, మహిళలు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పార్లమెంటు భవనానికి బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ పేరుపెట్టాలి



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 06 : ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాలతో పాటు దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరుడు హక్కులను కాలరాసే విధంగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రవేటికరిస్తుందని దాన్ని నిరసిస్తూ నవంబర్ 28, 29న ఛలో డిల్లీ జంతర్ మంతర్ లో మహాధర్నా ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మూల్ నివాస్ మాలలు తెలిపారు. ఆదివారం కోరుట్ల లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్, మూల్ నివాస్ మాల మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహానాయకుడు బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ గారని దేశంలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఛలో ఢిల్లీ కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ.సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు వుయ్యాల శోభన్,ఎర్ర రమేష్, బత్తుల నరేష్,డి ఎల్ లింగన్న,రాములు,ఎస్ రాజయ్య,జాగర్ల రాజయ్య, శంకర్ మాల,అంగులి మాల,మామిడి రాజు,పిట్టల నారాయణ, గంగారాం పాల్గొన్నారు



## మెట్ పల్లి ఫ్రెండ్స్ ఛాంపియన్స్ ట్రోఫీ విజేత ముస్లింపురా టీమ్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 06 : మెట్ పల్లి పట్టణంలో నిర్వహించిన మెట్ పల్లి ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా ముస్లిం పుర విజేత గా నిలిచింది. గత కొన్ని రోజులుగా మెట్ పల్లి ఫ్రెండ్స్ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 22 టీమ్ లు పాల్గొన్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో గాజులపెట్, ముస్లింపురా టీమ్ లు తలపడగ విన్నర్ గా ముస్లింపుర,రన్నర్ గా గాజులు పెట్,టీంలు నిలిచాయి. విన్నర్ టీమ్ కు టోర్నమెంట్ నిర్వాహకుడు ఖుతుబొద్దిన్ పాషా, ఎండి శాఖిర్ సిద్ధికి విన్నర్ ట్రోఫీ అందజేశారు. రన్నర్ టీమ్ కు ఇబ్రహీం, అజీమ్ లు ట్రోఫీ అందజేశారు. మెరుగైన బ్యాటింగ్, బాలింగ్ చేసిన వారికి బెస్ట్ బాలర్, బెస్ట్ బ్యాటర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజిద్ బెగ్, షేక్ సాదక్ , అలీం, మసూద్ అలీ, జాకీర్, అఫ్రోజ్, అజహర్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## నేనున్నానంటూ ప్రజల్లో మనోధైర్యాన్ని కలిపిస్తున్న ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి (4 వార్డ్ కు) చెందిన కడారి కిష్టమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ చనిపోయిన విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం కింద 5000 వేల రూపాయల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది సహాయం కోరి వచ్చిన పేద ప్రజలందరికీ ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని, నిరుపేదలకు ఆపదలో అండగా ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ లు పరమేష్ గౌడ్, పారేష్ యాదవ్ , ఆంజనేయులు యాదవ్ మరియు ఫౌండేషన్ సభ్యులు రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు, చంద్రశేఖర్ ,మస్న గిరి, ఆప్కారి వెంకటేష్,గన్నోజు సత్యం గ్రామస్థులు అల్లాజి, వీరేశ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో మెగా జాబ్ మేళా



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 06 : వేములవాడ నియోజకవర్గంలో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాను నిరుద్యోగ రహితంగా చేయడమే ప్రధాన లక్ష్యంగా డాక్టర్ మోహన్ గోలి ఆధ్వర్యంలో నవంబర్ 12న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగాజాబ్ మేళా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో చదివే మార్గంగా ఉద్యోగమే లక్ష్యంగా ఉన్నత చదువులే ఆయుధంగా ఉన్న ఈరోజుల్లో ఎంతో మంది యువతకి చదువుకోవాలని ఉన్న, ఉద్యోగాలు ఉండాలనుకున్న, ఉన్నత చదువులు చదవాలన్నటువంటి ఆశ ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్లాలని ఎలా వెళ్లాలని మార్గదర్శక లేక యువత ఊర్లోనే ఉండవలసి వస్తుందని డాక్టర్ మోహన్ గోలి అన్నారు. అలాంటి సందర్భాలు తన దృష్టికి రావడం చాలా బాధాకరం అనిపించిందని తన నియోజకవర్గంలో కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న యువత అందరికీ మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో నవంబర్ 12న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే మెగాజాబ్ మేళాకు యువత అందరూ రావలసిందిగా కోరారు.అలాగే యువత కూడా సందేహాలు పంచుకోవడం జరిగిందన్నారు. యువత ఉన్నతమైన స్థానానికి ఎదగాలన్నప్పుడు వారికీ చదువు ఒక్కటే మార్గంగా ఎంచుకోవాలని వారికున్నా నైపుణ్యాన్ని బయటకి తీసి గ్రామానికి గాని, రాష్ట్రానికి గాని, దేశానికి గాని అభివృద్ధి పథంలో నడిపించడానికి మార్గదర్శులవుతారు అన్నారు. ఒకరోజు అంబేద్కర్ లాంటి వారు కూడా ఏమీ లేని టైంలో లండన్ వెళ్లి అక్కడ చదువుకొని భారతదేశానికి చదువు ఒకటి ఉంటే ప్రశ్నించే తత్వం వస్తుందని, వారికున్నా ఎన్నో అవకాశాలను వదులుకొని భారతదేశం వచ్చారన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా భారత రాజ్యాంగం రచింప చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ రచించిన ఈ రాజ్యాంగంలో చదువు ఒకటే గుర్తింపు తెస్తుందని అంబేద్కర్ జీవిత చరిత్రలో రాసుకున్నారని అన్నారు. యువత చదువుకొని ఉద్యోగంలో ఉంటూ ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. అలాగే కట్లకుంట గ్రామంలో ఉన్న యువత చదువుకొని, విదేశాలకు వెళ్లాలని అనుకున్నా వారికి కూడా సహాయ పడతానని డాక్టర్ మోహన్ తెలిపారు.

## మునుగోడు లో టిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ఆనందం వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా గుత్తి బాలస్వామి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలను దేశ ప్రజలు ఆసక్తిగా చూస్తున్న తరుణంలో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుకు ప్రధానంగా రైతు భీమా, రైతు బంధు, వృద్ధాప్య పించన్లు, వితంతు పింఛన్లు, షాది ముభారక్, కల్యాణలక్ష్మి లాంటి కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే ఈ గెలుపుకు ప్రధాన కారణం అని అన్నారు. ఈ గెలుపు బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక మార్పు అనే అనొచ్చని హితవు పలికారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రజలు టిఆర్ఎస్ వైపే మొగ్గు చూపరాని, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ పూసల భాస్కర్. వస్పుల జంగయ్య. ఆమంగల్ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్. వడ్డే చిన్న. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఎల్బీనగర్‌లో టిఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

## ఎల్బీనగర్ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు

మునుగోడు ఉప ఎన్నికలలో తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడంతో ఎల్బీనగర్ నియోజకవర్గం తెరాస పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని కామినేని చౌరస్తా వద్ద గల శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మరియు చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి మరియు కార్యకర్తలతో కలిసి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీచేశారు .జై తెలంగాణ జై కేసీఆర్ జై కె టి ఆర్ నినాదాలు చేశారు ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు విజయం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, సీఎం కేసీఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. . అదేవిధంగా మునుగోడు లో విజయం సాధించిన ప్రభాకర్ రెడ్డి గారికి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు జోగు రాములు సతీష్ యాదవ్ త్రివేది, పండాల రాజశేఖర్ గౌడ్ శివరాం గుప్త, షేర్ రమణ్ శ్రీకాంత్ కొత్త శ్రీనివాస్ గౌడ్ చంద్ర శేఖర్ , బాలకృష్ణ , కొత్త శ్రీనివాస్ గౌడ్ గోవర్ధన్ గౌడ్ యాదయ్య అరుణ్ బాబు యాదవ్ పవన్ జాఫర్ గట్టు శ్రీనివాస్ రమణా రెడ్డి పిట్టల అంజయ్య రాజు గౌడ్ అరిగె మల్లేశ్ కురుమ ఆర్టిసి కృష్ణ వెంకటేశ్ గౌడ్ చిన్న గౌడ్ శ్యాం సుందర్ రెడ్డి శోభారాణి అనిత సరస్వతి స్వప్న ప్రభాకర్ నిరంజన్ వెంకటేష్ నేత దిలీప్ శాండీ సాయి ఆశీష్ తదితరులు పాల్గొన్నారు



# నూతన జాతీయ విద్యావిధానం (యన్.ఈ. పీ 2020) రద్దుకై పోరాడుదాం!

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్

గ్యారెంటీ యాక్టు ( బి. యన్.ఈ.జి. ఏ) బిల్లుకు ఉద్యమిద్దాం !!

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ నవంబర్ 25న

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు



దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ : దేవరకొండ స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఆదివారం నాడు జరిగిన ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూలి... కేంద్ర ప్రభుత్వం10ం2ం3కి బదులుగా 5ం3ం3ం4 నూతన జాతీయ విద్యావిధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్రచేస్తున్నారు.విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రన్స్ టెస్టు పేరుతో పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు. మెడికల్ ఎంట్రన్స్ (నీట్) ను ప్రాంతీయ భాషలలో నిర్వహించక పోవడం వలన దక్షణాదిన ప్రతిభ వున్నా విద్యార్థులు సైతం నీట్ లో అర్హత సాధించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పై మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత 8 సంవత్సరాల కాలంలో ఐఐటీ, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ లాంటి 36 ప్రీమియర్ విద్యాసంస్థలను వివిధ రాష్ట్రాలలో నెలకొల్పిన తెలంగాణ లో ఒక్క ఉన్నత విద్యాసంస్థను కూడా నెలకొల్పలేదని విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు ఇప్పటికీ నోచుకోలేదని జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని చట్టం చెపుతున్న ఏర్పాటు చేయలేదని,నూతన జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పీ 2020 ) ను తక్షణమే రద్దుచేయాలి,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ( బి. యన్.ఈ.జి. ఏ) ద్వార నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, ఖాజీపేట్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలి.విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో ఐఐటి, ఐఐఎం, ట్రిపులఐటి విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలి.కేంద్ర విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలి.ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టు బిల్లును తీసుకురావడానికి, నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయికరణ కుట్రలను తిప్పికొట్టడానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020 బిల్లును రద్దు చేయాలని తదితర సమస్యల సాధనకై ఛలో పార్లమెంట్ పిలుపులో విద్యార్థి,యువత, మేధావులు, ప్రజాతంత్రవాదులు భాగస్వామ్యం అవుతూ ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ అధ్యక్షతన జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్,డివిజన్ ఉపాధ్యక్షులు బాసవాడ శైలజ, నల్లగాసు సైదులు,డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల్ల సాయి,డివిజన్ కోశాధికారి వట్టెపు శివ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల గుండెల్లో వెలుగులు

## ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### పై చదువులకు 10.000 రూపాయలు ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఐకత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్. కొండల్. రమేష్ నాయక్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దం డ మండల పరిధిలోని ఇదమ్మ బాండతండాకు చెందిన గిరిజన విద్యార్థి లక్ప్రతి ఇటీవల వెలువడిన ఫలితాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు.ఈ సందర్భంగా వైద్య విద్యా ర్థి లక్ప్రతి చదువులకు గాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన 10.000. రూపాయల ఆర్థిక సహాయాన్ని రాఘవేందర్‌రెడ్డి తరపున మాజీ సర్పంచ్ లాలూ నాయక్. ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, రాహుల్, మల్లేష్, మహేందర్ అందజేశారు చైర్మన్ రాఘవేందర్ రెడ్డికి వైద్యవిద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు





# యుఎస్ఎఫ్ఐ జాతీయ కోఆర్డినేటర్‌గా వంగూరి వెంకటేశ్వర్లు

దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ : యుఎస్ఎఫ్ఐ జాతీయ కోఆర్డినేటర్ ఎన్నికైన సందర్భంగా చాత్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు దేవరకొండ పట్టణంలో వంగూరి వెంకటేశ్వర్లు ను శాలువతో సత్కరించి సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఒంగోలు వెంకటేశ్వర్లు సన్మానించడం చాలా గొప్ప విషయం అని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పరిష్కరిస్తూ వారి బాగోగులను పరిశీలిస్తూ నిత్యం విద్యార్థుల కోసం ఆలోచన చేసే వ్యక్తిని గుర్తించిన కమిటీని వారు అభినందించారు... వారు మరింత ఉన్నత స్థాయి పదవులలో కొనసాగాలని వారు కోరారు. ఇలాంటి వ్యక్తిని మా సంఘం ద్వారా సన్మానించే గొప్ప అవకాశాన్ని ఇచ్చిన వంగూరి వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఛాత్రో ఉపాధ్యాయులు విజయరామరాజు, శరత్, శ్రీనివాస్ , ప్రశాంత్ ,శ్రీకాంత్ , వింజమూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంకు 10వ వార్షికోత్సవ వేడుకలు

దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్: దేవరకొండలో పట్టణంలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు కార్యనిర్వాహక అధికారి శ్రీనివాస్, దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ రాజు, ఆడిటర్ రావిరాల వీరయ్య హాజరయ్యారు...ఈ సంద ర్భంగా హాజరైనతన ఖాతాదారుల పక్షాన అంకం చంద్ర మౌళి మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంకు ఖాతాదారులకు మంచి సేవలు అందిస్తున్న బ్యాంకు సిబ్బంది సేవలు మరువలేమని అయన తెలిపారు. పట్టణంలో పోచంపల్లి బ్యాంక్ ఏటీఏం లో ఏ సమయంలో డబ్బులు అందు బాటులో ఉంచి వినియోగదారుడికి మెరుగైన సేవలు అందిస్తుఉన్నారు. బ్యాంకు కార్యనిర్వాహక అధికారి శ్రీని వాస్ మాట్లాడుతూ దేవరకొండ బ్రాంచ్ తెలంగాణలో బ్రాంచ్ లందు రెండవ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. దేవరకొండ పట్టణ ఖాతాదారులు సహకరిం చడం వల్ల తెలంగాణలో రెండవ స్థానంలో ఉన్నవని తెలిపారు.. రాబోవు రోజులలో మా సేవలో ఇంకా మెరుగ్గా పెంపొందించేలా, ఖాతాదారుల నమ్మకంతో 50 కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఖాతాదారులకు అన్ని రకాల రుణాలు ఒక్క రోజులో మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం కార్యక్ర మానికి హాజరైన వారి సమక్షంలో కేకు ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం ఖాతా దారులు నీలా రవికుమార్,వెంకన్న నరేందర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో గొల్ల కురుమలే బిజెపికి గుణపాఠం చెప్పారు

### కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యా కల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం నల్లగొండ యాదాద్రి జిల్లాలకు పైలట్ ప్రాజెక్టుతో గొల్ల కురుమలకు నగదు బదిలీ ప్రకటించింది ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేని బిజెపి నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి. గొల్ల కురుమలకు అన్యాయం చేశారని దాని ఫలితమే ఈరోజు బిజెపి మునుగోడులో ఓడిందని తెలిపారు గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిదారులకు నగదు బదిలీ చేయడానికి అడ్డుకున్న బిజెపిని గొల్ల కురుమలే బుద్ధి చెప్పారని అన్నారు కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



# గులాబీ గెలుపుపై గ్రామ గ్రామాన అంబరానంటిన సంబరాలు

### సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతో మునుగోడు నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన గులాబీ నేతల సంబరాలు జరిపారు బాణాసంచాలు కాలుస్తూ జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు నారాయణపూర్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో నినాదాలతో ఆనంద వత్సవాలు జరుపుకున్నారు



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 6 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం గుండూరు గ్రామానికి చెందిన నాగిళ్ల పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో పద్మమ్మ కుటుంబానికి 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమంలో గ్రామస్తులు భారత్ రెడ్డి,పరుష రాములు, జంగయ్య,వెంకటయ్య,సాయి,జయరాం,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి.రాజు, గణేష్, హసన్, షఫీ, శేఖర్, ఎల్లికల్ శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు గెలుపు పట్ల టీఆర్ ఎస్. సంబరాలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 06 : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు గాను ఈరోజు కోరుట్ల పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పటాకులు కొట్టి స్వీట్లు తినిపిస్తూ సంబరాలు చేసుకోవడం జరి గింది ఈ విజయం బిఆర్ఎస్ పార్టీ తొలి విజయంగా భావిస్తూ దేశవ్యాప్తంగా ఇదే ప్రభంజనాన్ని కొనసాగించే విధంగా కెసిఆర్, నాయకత్వంలో పని చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మరియు యూత్ అధ్యక్షుడు జాల వినోద్,మరియు ఇతర కౌన్సిలర్లు యూత్ నాయకులు పాల్గొన్నారు



# దూదిపాల రుక్మిణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి

### టీపిసిసి మెంబర్ కేతావత్ బీల్యా నాయక్

కొండమల్లేపల్లి నవంబర్ 06 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం మల్లెపల్లి మండ మండలంలో చింతకుంట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు టీపిసిసి కార్యదర్శి డాక్టర్ వేణుధర్ రెడ్డి తల్లి ధశదీన కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోదైర్యాన్ని నింపారు. రుక్మిణి అమ్మ చేసిన మంచి పనులను, గ్రామ ప్రజలకు ఆమెతో ఉన్న సన్నిహితాన్ని గుర్తు చేస్తూ, భగవంతుడు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మల్లెపల్లి ఎంపీపీ రేఖ రెడ్డి, భారీ నాయక్,శ్రీను నాయక్,మోతిరాం, జైపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల శ్రీ మహా దేవ స్వామి ఆలయంలో లక్ష దీపార్చన

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల, 06 : శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో లక్ష దీపార్చనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా స్వామి వారి శేష వస్త్రాలతో కృష్ణారావు ని సన్మానించిన ఆలయ ఛైర్మెన్ గే ల్లె గంగాధర్ ఆలయకమిటీ సభ్యులు వారితో పాటుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ ను ఆదుకున్న సంక్షేమ పథకాలు చెక్కుచెదరని టిఆర్ఎస్ ఓట్ బ్యాంకు: టిఆర్ఎస్ నేత రాసమల్ల గణేష్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతుబంధు రైతు భీమా చేనేత భీమా ఆసరా పెన్షన్ కళ్యాణ లక్ష్మి. ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని సంక్షేమ పథకాలే మునుగోడులో టిఆర్ఎస్ను గెలిపించిందని టీఆర్ఎస్ కు చెక్కు చెదరని ఓటు బ్యాంక్ అని అన్నారు రాసమల్ల గణేష్

## మునుగోడు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ వ్యాపారవేత్త నన్నూరి రఘుమారెడ్డి



రంగారెడ్డి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కొత్తపేటలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ వ్యాపారవేత్త వైష్ణవి డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నన్నూరి రఘుమారెడ్డి. తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చెందడానికి మంత్రి కేటీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని రఘు మారెడ్డి కొనియాడారు

## పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్



దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ : ప్రభుత్వ నిర్ధరిత పరీక్ష ఫీజు కన్నా ఎక్కువ వసూలు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి వార్షిక పరీక్ష ఫీజు రూ. 125 లు గా ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఒక్కో విద్యార్థి నుంచి వెయ్యి నుండి రెండు వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వలన ప్రవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు గుర్తించి అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మునుగోడు 'వి'చిత్రం.. చారవాణిలో సిత్రం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నిక ఫలితాలు ఉదయం నుండి ప్రారంభమైనయని గ్రామాలలో యువకులు మేధావులు వారి వారి ఇండ్లలో టీవీల ముందు చరవాణిలో వీక్షిస్తూ మునుగోడులో ఎవరిది గెలుపని నిమిషం నిమిషం అతృతతో చరవాణిలో టీవీలో ముందు కూర్చొని చూస్తూ ఒకరోజు మొత్తం గెలుపు ఎవరిది అని ప్రశ్నార్థకంగా మారిందని ప్రజలంతా పనులన్నీ మొబైల్, టీవీల మీదనే పెట్టి మునుగోడు గెలుపు ఎవరిదో అని ఆలోచనలో నిమగ్నమై వీక్షిస్తూ కనిపించారు.



## నిర్మానుషమైన సంస్థానం..ఖాళీఅయిపోయిన చౌరస్తా...

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల జోరు రాష్ట్రం దేశం మొత్తం మునుగోడు వైపు చూస్తున్నా తరుణంలో మూడు రోజుల క్రితం జరిగిన ఎన్నికల ఫలితాలు రానే వచ్చాయి అని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామాల్లో తండాల్లో మొత్తం ప్రజల ఆసక్తిగా టివిలో మమేకమై యువత చారవణిలో నిమగన్మామై యావత్తు ప్రజలు ఉదయం నుండి ఒక్కరూ కూడా రోడ్డుపై రాకుండా ఎవరి ఇళ్లలో వారు ఉండి పోయారు.గెలుపు ఎవరిదో అని తిలకించారు.



## బిజెపిని ఆదరించిన సంస్థాన్ ఓటర్లకు కృతజ్ఞతలు

### బిజెపి నాయకుడు ఉప్పల వెంకటేష్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికలో బిజెపిని ఆదరించిన సంస్థాన్ నారాయణపురం పట్టణ ప్రజలకు కృతజ్ఞతలను తెలియజేస్తున్నట్లు బీజేపీ గ్రామ శాఖ నాయకుడు ఉప్పల వెంకటేష్ తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తో పాటు వందలాది మంది వారి అనుచరులు మోహరించినప్పటికీ, బిజెపి నాయకులు, కార్యకర్తలపై విశ్వాసంతో రాజగోపాల్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి ఆదరించారని అన్నారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం ప్రజలకు బిజెపి తరఫున ఇచ్చిన హామీలన్నీ నిత్యం ప్రజల్లో ఉంటూ, అమలుకై పోరాడుతామని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా సంస్థాన్ నారాయణపురం లో బిజెపి బలం ఎంతో తెలియజేసిన పట్టణ ప్రజలకురుణపడి ఉంటామని అన్నారు.

# మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం

### కూసుకుంట్ల గెలుపునకు కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు

### సంబురాలు జరుపుకున్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ :: మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల గెలుపునకు కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నాయి. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో దేవరకొండ ఎమ్మెల్యే నాంపల్లి మండలంలో చిట్టంపాడ్,వడేపల్లి,స్వామి లింగోటం గ్రామలలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అత్యధిక ఓట్లు సాధించారని అన్నారు. లింగోటం ఎంపీటీసీ పరిధిలోని అత్యధిక ఓట్లు నమోదు చేస్తానని ఆశించి బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి భంగపడ్డారని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంత అభివృద్ధి కేసీఆర్ సర్కార్ తోనే సాధ్యమని భావించి టీఆర్ఎస్ కు పట్టం కట్టారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకుగానూ 12 స్థానాల్లో గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయని ఆయన తెలిపారు.

## జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 06/11 : తెలకపల్లి గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్ డిమాండ్ చేశారు . ఆదివారం తెలకపల్లి మండలంలోని పలు గ్రామాలు సందర్శించి కార్మికులతో సమీక్ష నిర్వహించి కార్మికుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు లేక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు , దసరా దీపావళి ఇలాంటి పెద్ద పండగలు వచ్చిన కనీసం పండగ చేసుకునే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు మల్టీపర్పస్ విధానాలతో కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వేతనాలు మాత్రం సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అప్పులతో తమ కుటుంబాన్ని గడిపే పరిస్థితి ఏర్పడిందని అన్నారు కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలను కూడా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు వాడుకొని కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంచాయతీ సెక్రటరీలు చెక్కులు జనరేట్ చేసిన గ్రామ పంచాయతీల్లో డబ్బులు లేక జీతాలు రావట్లేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జీతాలు వచ్చేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు కార్యక్రమంలో జిపి యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి లింగస్వామి మండల ఉపాధ్యక్షులు మనోజ్ తిరుమలయ్య రాములు కృష్ణయ్య వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పథకాలే మునుగోడు గెలుపుకు కారణం

### మునుగోడు గెలుపు దేశ రాజకీయాలకు మలుపు

### చందంపేట జడ్పిటిసి రామావత్ పవిత్ర



చందంపేట నవంబర్ 06 వార్త మిర్రర్ : మునుగోడు గెలుపు దేశ వ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు మలుపు అని చందంపేట జెడ్పిటిసి రామావత్ పవిత్ర అన్నారు. మునుగోడు లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా పోలేపల్లి చౌరస్తాలో బాణాసంచాలను కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పవిత్ర మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలను దేశ ప్రజలు ఆసక్తిగా చూస్తున్న తరుణంలో టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుకు ప్రధానంగా రైతు భీమా, రైతు బంధు, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, షాది ముభారక్, కల్యాణలక్ష్మి లాంటి కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే ఈ గెలుపుకు ప్రధాన కారణం ఆమె అన్నారు.ఈ గెలుపు బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక మార్పు అనే అనొచ్చని హితవు పలికారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రజలు టిఆర్ఎస్ వైపే మొగ్గు చూపరాని, స్వామీజి లాంటి ఎంత మంది వచ్చినా తెలంగాణలో బిజెపి ఆటలు సాగవన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగిన ప్రజల ఆదరణ టిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని,తమ వాపును చూసి బలుపు అనుకుంటున్నారని బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపరీతమైన డబ్బులు,మద్యంతో గెలవాలని చూసిన బీజేపీకి ప్రజలు భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయాని, దానికి మునుగోడు పలితమే నాంది అని అన్నారు. చందంపేట మండల సర్పంచులు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు విజయంపై టీఆర్ఎస్ హర్షం

### తెలకపల్లిలో బాణసంచా పేల్చి సంబరాలు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 06/11 : తెలకపల్లి మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ఆదివారం సాయంత్రం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా లో బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలే ఈ విజయానికి కారణమని అన్నారు ఈ ఎన్నికల్లో మిగతా పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసినా టిఆర్ఎస్ విజయాన్ని ఆపలేదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు జి మాధవరెడ్డి ఎంపీటీసీలు ఆర్ రమేష్ విజయలక్ష్మి సర్పంచులు వెంకట్ రెడ్డి ఉపసర్పంచ్ ఆర్ కృష్ణయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాకం వెంకటేశ్వర్లు బి రాములు మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్ మైనుద్దీన్ టౌన్ అధ్యక్షులు సత్యం మండల యువజన సంఘం అధ్యక్షులు పర్వతాలు బి సురేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజల తీర్పు

### మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు తో దేవరకొండలో సంబరాలు

### మునుగోడు గెలుపు సంబరాల్లో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్

దేవరకొండ నవంబర్ 06 వార్త మిర్రర్ : మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ గెలుపును హర్షిస్తూ దేవరకొండ పట్టణంలో బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ జయకేతనం ఎగురవేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు. ఎవరు ఎన్ని క్రుటలు, కుయుక్తులు పన్నినా ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు.ఈ గెలుపుకు ప్రధానంగా రైతు భీమా, రైతు బంధు, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, షాది ముభారక్, కల్యాణలక్ష్మి లాంటి కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే ఈ గెలుపుకు ప్రధాన కారణం ఆమె అన్నారు.ఈ గెలుపు బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక మార్పు అనే అనొచ్చని హితవు పలికారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రజలు టిఆర్ఎస్ వైపే మొగ్గు చూపరాని, స్వామీజి లాంటి ఎంత మంది వచ్చినా తెలంగాణలో బిజెపి ఆటలు సాగవన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగిన ప్రజల ఆదరణ టిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని,తమ వాపును చూసి బలుపు అనుకుంటున్నారని బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపరీతమైన డబ్బులు,మద్యంతో గెలవాలని చూసిన బీజేపీకి ప్రజలు భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయాని, దానికి మునుగోడు పలితమే నాంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పున్న



వెంకటేశ్వర్లు,దేవరకొండ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల రాజేష్,మాజీ జడ్పీటీసీ రాఘవ చారీ, మున్సిపల్ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్,సైదులు సర్పంచ్లు శ్రీను నాయక్, దీప్ల నాయక్, రేపని ఇదయ్య, టీఆర్ఎస్ పట్టణ పార్టీఉపాధ్యక్షులు చిత్రం ఏసోబు,ఉప సర్పంచ్ రవి,గెల్వయ్య మహాలక్ష్మయ్య, పొట్ట బుచ్చయ్య, సత్తర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు .



## జిల్లాస్థాయి సెలక్షన్ వాలీబాల్ టోర్నమెంట్ గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానోత్సవం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 06 : కోరుట్ల వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ జిల్లా స్థాయి సెలక్షన్స్ వాలీబాల్ టోర్నమెంట్ ఈరోజు కోరుట్ల పట్టణంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి విచ్చేసిన టిఆర్ఎస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ ని వాలీబాల్ నిర్వాహకులు వారిని సత్కరించి అనంతరం టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు మొదటి మరియు రెండవ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రాజు, కమిషనర్ అయాజ్, ఎస్సై సతీష్, పి ఆర్ బి ఎమ్ కాలేజ్ ప్రిన్సిపల్ పోతాని ప్రవీణ్, కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎం ఏ భారీ, మరియు, వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్ ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 06 : ఈరోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు అనంతరం లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్వేత,ప్రసాద్, అభినయ్,సౌజన్య, దిలిప్ సృజన లలిత్ నరేష్ పారంద స్వామి ప్రశాంత్ గౌడ్ సరస్వతి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పు నరేందర్



ఆమనగల్ వార్త మిర్రర్ నవంబర్ 6 : మునుగోడు ఉప ఎన్నికల్లో చెత్త చాటిన చాటిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయోత్సవం నిర్వహించిన చింతలపల్లి టిఆర్ఎస్ కార్యకర్తలు దేశ రాజకీయాలకు పునాది అని సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గొప్ప కుమార్ విజేందర్ బాలరాజ్ జంగయ్య పాల్గొన్నారు



## సిటీ విజన్ ఛానల్ ఆధ్వర్యంలో ఆట పాటలు

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 06.. : సిటీ విజన్ ఛానల్ ఆధ్వర్యంలో సిటీ విజన్ ఉత్సవ్ ప్రత్యేక కార్యక్రమం సరూర్‌నగర్‌లోని కుమ్మరి సంఘం హాల్ లోని మహిళలు చిన్నారులు, కళాకారులకు ఆటల పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటిలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేసిన హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మనాయక్ బి ఎన్ రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సిటి విజన్ ఛానల్ యాజమాన్యాని అభినందించారు.




## శెట్టి బలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శెట్టి బలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో హెచ్.ఎం.టి లోని హరిహర కల్యాణ మండపంలో జరిగిన కార్తీక మాస వనభోజన మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శెట్టి బలిజ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని సంఘం నాయకులు శాలువా కప్పి సత్కరించారు, ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, సింహాచలం, సర్యనారాయణ, సూర్యనారాయణ, తులసీ రామ్, సత్యనారాయణ, అయ్యప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# పసునూరులో టిఆర్ఎస్‌దే హవా: సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 06 : మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంచార్జ్ గా ఉన్న పసునూరు ఎంపీటీసీ స్థానంతో లో టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ లభించింది 332 ఓట్ల మెజార్టీ తో టిఆర్ఎస్ కు వచ్చాయని మంత్రి ఇంచార్జి గా ఉన్న పసునూరు అగ్రస్థానంలో నిలిచింది ఈ సందర్భంగా ఓటర్లకు,టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతి నిధులకు నాయకులకు కార్యకర్తలకు పార్టీ విజయానికి క్రృషి చేసిన మహేశ్వరం నియోజ కవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి మంత్రి సబితా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మునుగోడు ఓటర్లు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ ప్రజా స్వామ్యాన్ని ఖుని చేస్తూ చేస్తున్న అరాచక రాజకీయాలకు చరమగీతం పాడేలా తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశవ్యాప్తంగా కావాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి పోటీచేసిన మొదటి ఎన్నికల్లో అనుకూలంగా తీర్పు ఇచ్చిన మునుగోడు ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న తరుణంలో మునుగోడు గెలుపు మరింత అండగా సమరోత్సాహం అందిస్తుందని అన్నారు. ఎంతో కీలకం అయిన ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ఎంతో తెలివితో ఇచ్చిన తీర్పు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని,ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనం లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పని చేస్తారని అన్నారు. పసునూరు ఎంపీటీసీ స్థానంలో 332 ఓట్ల మెజార్టీ రావటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఓటర్లకు .ప్రచారంలో ముందున్న స్థానిక ప్రజాప్రతినిధులకు టి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కమ్యూనిస్టు పార్టీల నాయకులు .అదే విధంగా ముఖ్యంగా మంత్రి ఇంచార్జ్ గా



పనిచేసిన పసునూరు,చెల్లవాణి కుంట,నామ్ నాయక్ తండా ప్రజలందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలకు మంత్రి సబితా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మునుగోడు.వార్త మిర్రర్ : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొలిటికల్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మందుల నరసింహ ఆదివారం కోరటికల్ వాగులో అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉన్నట్లు తెలిపారు శనివారం రోజున నరసింహ చెల్లెలి భర్త కొరటికల్ బ్రిడ్జి వద్ద తనని వదిలి వెళ్ళినట్లుగా తెలిపారు రాత్రి వరకు ఇంటికి చేరుకోకపోవడంతో చుట్టుపక్కల కుటుంబ సభ్యులు వెతికారని ఆదివారం వాగులో మృతి చెంది పడి ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు తన భర్త మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని మృతుడి భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై దేవి రెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు

## ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ రాష్ట్ర దళిత సేన సమితి నూతన కమిటీ సభ్యులు

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని తెలుగు తల్లి నగర్ కు చెందిన తెలంగాణ రాష్ట్ర దళిత సేన సమితి నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ జేమ్స్, నేషనల్ జనరల్ సెక్రెటరీ బాలరాజు, ప్రెసిడెంట్ చక్రపాణి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ శ్రీపాల్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, ట్రెజరర్ సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దశరథ్, రామకృష్ణ, భాస్కర్, ఎడ్యుకేశన్ వింగ్ ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, స్పోర్ట్స్ వింగ్ రాజ్ దీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## రూ.50 లక్షలతో డ్రైనేజీ అభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని పెద్దమ్మ నగర్ కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా రూ.50 లక్షలతో భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అక్బర్ ఖాన్, జెనరల్ సెక్రెటరీ నవీన్, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, నగ్మ, మనోహర్, రాము, ఆరిఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్‌లోన్‌తో విద్యారుణం.. ఇవీ పేరెంట్స్ పిల్లలు పాటించాల్సిన టిప్స్

దేశీయ విద్యా సంస్థల కంటే విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రొఫెషనల్ కోర్సులు చదవాలని భారతీయ విద్యార్థులు కల కంటుంటారు. ఈ కల కొంచెం ఖర్చుతో కూడిందైనా బ్యాంకులు విదేశీ విద్యాభ్యాసానికి లోన్లు ఇస్తుంటాయి. విదేశాల్లో తమ పిల్లల విద్యాభ్యాసం కోసం పేరెంట్స్ కొంత సొమ్ము దాచి పెడతారు. ఆ పెట్టుబడులతోపాటు బ్యాంకు రుణాలు తీసుకుని పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు పంపడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే, తీసుకున్న విద్యా రుణం త్వరితగతిన చెల్లించడానికి తీసుకోవాల్సిన చర్యలేంటో ఓ లుక్కేద్దాం..విదేశీ విద్య ఖర్చు తడిసిమోపెడు గతంతో పోలిస్తే ప్రస్తుతం విదేశీ విద్యా సంస్థల్లో విద్యాభ్యాసం చేస్తున్న భారతీయ విద్యార్థులు గణనీయంగా పెరిగారు. మున్ముందు విదేశాల్లో ఉన్నత విద్యా కోర్సుల ఖర్చు తడిసిమోపెడయ్యే అవకాశాలు ఉన్నాయి. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి భారతీయ విద్యార్థులు 28 బిలియన్ల డాలర్ల మేర ఇప్పుడు ఖర్చు చేస్తున్నారు. వచ్చే రెండేండ్లలో అది 80 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చదవడానికి విదేశీ యూనివర్సిటీలు, సంస్థల్లో చేరిన వారికి కొన్ని స్కాలర్‌షిప్‌లు వస్తున్నాయి. ప్రభుత్వాలు.. కొన్ని దాతృత్వ సంస్థలు గ్రాంట్లు, స్కాలర్‌షిప్‌ల రూపేణా చేయూతనిస్తాయి. కానీ చాలా మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లు పొందడానికి అనర్హులు. కనుక కొన్ని సందర్భాల్లో వారంతా బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం తప్పనిసరిగా మారుతున్నది.

విద్యారుణాలపై కేంద్రం సమగ్ర ప్రణాళిక

దేశంలో గానీ, విదేశాల్లో గానీ ప్రొఫెషనల్, హయ్యర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు తగిన ఆర్థిక సాయం అందించేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ఆర్బీఐతో కలిసి కేంద్ర ప్రభుత్వం సమగ్ర రుణ పథకం రూపొందించింది. తద్వారా కళాశాల, హాస్టల్, పరీక్ష, ల్యాబొరేటరీ ఫీజు, పుస్తకాల ఖర్చు , పరికరాలు, కాషన్ డిపాజిట్లతో పాటు అనుమతించిన మేరకు బిల్డింగ్ ఫండ్, రిఫండబుల్ డిపాజిట్ తదితర అవసరాలకు రుణం తీసుకోవచ్చు .

రూ.50 లక్షల వరకు రుణాలు

దేశీయ విద్యా సంస్థల్లో మేనేజ్మెంట్ కోటాలో అడ్మిషన్ తీసుకున్న వారికి ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్డీఎఫ్సీ బ్యాంకుతోపాటు కొన్ని బ్యాంకులు విద్యా రుణాలిస్తున్నాయి. అయితే, క్యాపిటేషన్ ఫీజు, డొనేషన్ ఖర్చు చెల్లించడానికి మాత్రం రుణాలివ్వవు బ్యాంకులు. ఇప్పుడైతే క్రెడిట్ గ్యారంటీ నిధుల కింద ఎలాంటి గ్యారంటీ లేకుండానే రూ.7.50 లక్షల వరకు లోన్ పొందొచ్చు. త్వరలోనే ఈ లిమిట్‌ను రూ.10 లక్షలకు పెంచే యోచనలో ఉన్నారు. ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎంపిక చేసిన కళాశాలలు, విద్యా సంస్థల్లో చేరే విద్యార్థులకు రూ.40 నుంచి 50 లక్షల వరకు గ్యారంటీ లేకుండానే రుణాలు ఇస్తున్నాయి.

లోన్ కోసం సమర్పించాల్సిన పత్రాలివి

దేశీయ, విదేశీ విద్యా సంస్థల్లో ఎడ్యుకేషన్ లోన్ తీసుకోవాలనుకునేవారు తమ విద్యాభ్యాసం సర్టిఫికెట్లు, ప్రవేశ పరీక్ష ఫలితాలు, అడ్మిషన్ లెటర్, విదేశాల్లో చదువుకోవాలంటే 'ఐ 20', కాలేజీ నుంచి వచ్చిన ఫీజు వివరాలు సమర్పించాలి. బ్యాంకు ఖాతా గల శాఖలో కేవైసీ పత్రాలు అప్‌డేట్ చేసుకోవాలి. కో-అప్లికెంట్, గ్యారంటర్ కూడా కేవైసీ సబ్‌మిట్ చేయాలి. విద్యార్థుల పాన్ కార్డు కూడా సమర్పించాలి. ఆ విద్యార్థులు మైనర్లైనా సరే పాన్ కార్డు తప్పనిసరి.



గ్యారంటర్ ఆదాయం పన్ను రిటర్న్స్‌కు సంబంధించిన పత్రాలు, ప్రభుత్వ వడ్డీ రాయితీ పథకం వర్తించేవారికి ఆధార్ సమర్పించాల్సి ఉంటుంది.

తాకట్టు లోన్ సేఫ్టీ

కొన్ని సార్లు.. బ్యాంకుకు సమర్పించిన పత్రాల ఆధారంగా ఎడ్యుకేషన్ లోన్ రాకపోవచ్చు. ఈ సందర్భాల్లో తాకట్టు రుణాల కోసం ప్రయత్నించాలి. గ్యారంటీగా చూపే ఆస్తి మార్కెట్ వలువ, రుణం చెల్లింపు గడువును బట్టి రుణం మొత్తం ఆధార పడి ఉంటుంది. విద్యా రుణంతో పోలిస్తే తాకట్టు లోన్ సేఫ్టీ కనుక తక్కువ ఇంటరెస్ట్ రేట్‌పై ఎక్కువ లోన్ తీసుకోవచ్చు.

అలాగైతే సిబిల్ స్కోర్‌పై ఎఫెక్ట్

ఎడ్యుకేషన్ లోన్ తీసుకున్న వారు దాని చెల్లింపు విషయంలోనూ డిసిప్లిన్‌గా ఉండాలి. లోన్ ఆఫర్ లెటర్‌లో ఎంత రుణం వస్తుందో చెబుతుంది. పంపిణీ చేసిన రుణం మీద మాత్రమే వడ్డీ వసూలు చేస్తుంది. కనుక ఫీజు చెల్లించాలనుకున్నప్పుడే రుణం తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల వడ్డీ భారం తగ్గుతుంది. ఎడ్యుకేషన్ పూర్తయి ఉద్యోగం రాగానే రుణం తిరిగి చెల్లించడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అదనపు నగదు, బోనస్ వంటి వాటిని కూడా రుణ బకాయిలు చెల్లించడానికి ఉపయోగించాలి.

సకాలంలో లోన్ చెల్లించకపోతే గ్యారంటర్‌లకు బ్యాంకులు నోటీసులు ఇస్తాయి. అదే జరిగితే క్రెడిట్ స్కోర్ తగ్గిపోయి ఫ్యూచర్‌లో లోన్‌లు రావడం కష్టంగా మారుతుంది. బ్యాంకులు తమ లోన్ వసూలు చేసుకోవడానికి రుణ గ్రహీతలపై న్యాయపరమైన చర్యలు చేపట్టడానికి ముందుకు రావచ్చు. ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ ప్రకారం రుణంపై వడ్డీ చెల్లింపునకు గరిష్టంగా ఎనిమిదేండ్ల పాటు మినహాయింపు ఇస్తారు. .కనుక లోన్ తీసుకోవాలనుకునే ముందు సరైన రీసెర్చ్ చేయాలి. సెలెక్టెడ్ కోర్సు, దానికి అయ్యే ఖర్చు, ఇతర ఖర్చులు పరిగణనలోకి తీసుకోవాలి. ప్రముఖ యూనివర్సిటీల్లో చేరే వారికి తేలిగ్గానే రుణాలు లభిస్తాయి. విస్తృత పరిశోధనలు జరిపాకే రుణాలు తీసుకోవాలి.

## తాటి చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి



మునుగోడు.వార్త మిర్రర్ : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని వెలగల గూడెంలో చోటుచేసుకుంది మునుగోడు మండల కేంద్రానికి చెందిన జిట్టగోని మారయ్య రోజువారీగా కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారి కిందపడి మృతి చెందాడని గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు



## కింగ్ ఆఫ్ వింగ్స్ ఫుడ్ కోర్ట్ నీ ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ రెడ్డి ఎంక్లేవ్ లో అలోక్ మరియు అంకితాల చే నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్ ఆఫ్ వింగ్స్ ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఫుట్ కోర్టును ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, కాశి, శ్రీనివాస్ రెడ్డి, సునీల్ పాటిల్, యు ఎన్ ఆర్ సురేష్ గౌడ్, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,, శ్రీకాంత్ రెడ్డి, దినేష్ రెడ్డి, శ్రావణ్, జ్ఞాన వర్మ తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల గ్రామంలో వెజిటబుల్స్ మార్కెట్ ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రరెడ్డి

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో జీడిమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెజిటబుల్స్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి మార్కెట్ ను ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్ర రెడ్డి, ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి, ఝాన్సీ, రాజు,అరవింద్, సతీష్, బేకుపల్లవి,కృష్ణవేణి, విజయ, సోనీ,పద్మ, నార్లకంటి, దుర్గయ్య, ఎన్ కృష్ణ, నార్లకంటి ప్రతాప్, శ్రీను ముదిరాజ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, నాగదీప్ గౌడ్, దినేష్ రెడ్డి,శ్రావణ్, వర్మ తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఇంటీరియల్ షాప్‌ను ప్రారంభించిన శంభీపూర్ కృష్ణ

నిజాంపేట్, వార్త మిర్రర్ : నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లో యువకులు నూతనంగా ఏర్పాటు చేసిన బీవీ చారి ఇంటీరియల్స్ షాప్ ను శంభీపూర్ కృష్ణ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు హన్మంతరావు, చిన్న, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం కాపుల వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 06 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సుభాష్ నగర్ డివిజన్, హెచ్ఎంటీ కాలనీలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో కాపు సేవా సమితి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్తీక మాస వనభోజనాలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ప్రజాప్రతినిధులు, కాపు సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన జగద్గిరిగుట్ట సత్యసాయి సేవా సమితి సభ్యులు

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ కు చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా తమకు సత్యసాయి సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసేలా స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరారు, దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే అందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ ఫేస్ 1లో శంకుస్థాపన చేసిన జీడిమెట్ల కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్రరెడ్డి



జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ ఫేస్ 1 లో రూ.14.2 లక్షల వ్యయంతో నూతనంగా శాంక్షన్ అయినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ (యు జి డి) పనులకు శంకుస్థాపన చేసిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్ర రెడ్డి, ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, శ్రీనివాస్ నగర్ ఫేస్ 1 అధ్యక్షులు జహంగీర్, రామ్ మోహన్, దాస్ గౌడ్, రామ్ రెడ్డి, చంద్రశేఖర రావు, మహమ్మద్ ఇస్మాయిల్ , మోహన్ రెడ్డి,రామకృష్ణ, ఏమ్. డి యాసిన్, శశిధర్, సుధాకర్ గౌడ్, ఎం. ఈశ్వరయ్య, ఏమ్.డి హబీబ్, స్వామి, ఏమ్.డి ఖదీర్, ఎం శ్రీధర్, రాఘవులు, చంద్రమౌళి ,సీతారామయ్య, ఝాన్సీ , నార్లకంటి దుర్గయ్య, ఎన్ కృష్ణ, నార్లకంటి ప్రతాప్, పద్మా రెడ్డి, శ్రీను ముదిరాజ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగ్ దీప్ గౌడ్, బాబి నీల, పద్మ, దేవిక, దినేష్ రెడ్డి, శ్రావణ్, జ్ఞాన వర్మ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ పసుల అంజయ్య, ఆది నాగరాజు అధ్యక్షతన షాపూర్‌నగర్ కార్యాలయంలో ఘనంగా డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




షాపూర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 06 : డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డివైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఆది నాగరాజు అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ 1980 నవంబర్ ఒకటో తారీఖున దేశంలో మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానయం అనే నినాదంతో ఏర్పాటు వాదం ఉగ్రవాదం మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ భగత్ సింగ్. రాజ్ గురు. సుఖదేవ్. చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వతంత్ర సమరయోధుల ఆశయాలను పునికి పుచ్చుకొని దేశంలో విద్య వైద్యం నిరుద్యోగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ ముందుకెళుతుందని దేశ సమైక్యత సమగ్రతల కోసం చేసే పోరాటంలో ఉగ్రవాదుల మతోన్మాదుల వేర్పాటు వాదుల చేతిలో దాదాపు నాలుగు వేల మంది యువకులు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలని విద్యా వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కాలేజీలు డిగ్రీ కాలేజీలు ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల జూనియర్ కాలేజీలలో విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చేయాలని నోట్ బుక్స్ పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయికిరణ్ భాష సైదులు కరుణాకర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికుడికి పరిహారం అందించిన ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకులు

షాపూర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 06 : గతనెల షాపూర్ నగర్ హమాలి కార్మికుడు ధర్మారెడ్డి షాపూర్ నగర్ లో పనిచేస్తున్న సందర్భంలో గాయపడడం జరిగింది.చికిత్సనిమితం ఖర్చు కావడంతో హమాలీ యూనియన్ నాయకులు ఆ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి చికిత్స ఖర్చులతో పాటు కొంత ఎనభై వేలు నగదును ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు యూసుఫ్ మాట్లాడుతూ హమాలీ కార్మికులు పనిచేసే సమయంలో జాగ్రత్త వహించాలని అదేవిధంగా కార్మికులు ఐక్యంగా ఉండడం వల్ల కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల్ని కాలరాస్తూ కార్మికులకు ఈ ఎస్ ఐ , యూనియన్ ఏర్పాటు ,కనీస జీతం,జీతం సంప్రదింపులు లాంటి పూర్వం సాధించుకున్న హక్కులను కూడా బీజేపీ అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తుందని కావున బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మికులతో పాటు ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు సంబంధించి గోడ పత్రికను విడుదల చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేశ్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యను పరిష్కరించుకోవచ్చని దానికి నిదర్శనమే నేడు యాజమాన్యం మొండికి వేసి ఏమి ఇవ్వము అనే స్థాయి నుండి బాధితుడికి సహాయం ఇప్పించగలమని అన్నారు. కావున ఐక్యంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ




అధ్యక్షుడు స్వామి అధ్యక్షత వహించగా డి వై వైఫ్ ఐ నాయకులు అంజయ్య, ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు రాములు, ఏఐటీయూసీ, సి ఐ టి యు నాయకులు బీరప్ప, మల్లేష్, శ్రీనివాస్,నర్సింహారెడ్డి, శ్రీను,సత్తయ్య లతో పాటు హమాలీ కార్మికులు హాజరయ్యారు.



## పార్క్ అభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 06 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర కాలనీలో రూ.14 లక్షలతో పార్క్ అభివృద్ధికి కృషి చేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు, దీంతో త్వరలోనే పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే కాలనీ వాసులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఉమాపతిరావు, పి.వి.శ్రీనివాస్, శివాజీ, అప్పారావు, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, కొమురయ్య, పద్మ, అరుణ, కరుణ, లక్ష్మీ, జయమ్మ, రమ, యోగిని, కవిత, ఆది లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ నాయకత్వంలో ఇప్పుడు కాదు

## వచ్చే ఎలక్షన్లలో కూడా గెలుపు మాదే..

### నారాయణపురం మాజీ జెడ్పిటిసి సభ్యుడు బొల్లా శివశంకర్



వార్త మిర్రర్, ఉమ్మడి నల్లగొండ : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు అఖిలభారత పద్మశాలి రాజకీయ అధ్యక్షుడు బొల్లా శివశంకర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ గెలుపు కారణమయ్యాయి త్వరలోనే బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజకీయాల్లో కెసిఆర్ చరిత్ర సృష్టిస్తారు అన్నారు రాజగోపాల్ రెడ్డి రాజీనామా బిజెపిలో చేరింది తనకు కావలసిన కాంట్రాక్టుల కోసమే ప్రజలు నమ్మరు కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగ కరంగా ఉండడం టిఆర్ఎస్ కు ఒక విధంగా లాభం చేకూరింది ఢిల్లీ నేతల దురాగతానికి అహంకారానికి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య జరిగిన మునుగోడు ఉప ఎన్నిక పోరులో గెలుపు టిఆర్ఎస్ పార్టీ దే మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం గత నెల రోజుల నుంచి అవిశ్రాంతంగా అకుంఠిత దీక్షతో తెలంగాణ ఇంటి పార్టీ అయినటువంటి టీఆర్ఎస్ గెలుపు కోసం ఓటర్లను చైతన్యపరిచిన పార్టీ శ్రేణులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రూ.18,000 కోట్ల కాంట్రాక్టర్ కోసం బీజేపీ పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉప ఎన్నికలో ఓటమిని చవిచూపించారు మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నేతల వద్ద తాకట్టు పెట్టిన రాజ్ గోపాల్ రెడ్డి ఈ ఉప ఎన్నికలో తగిన మూల్యం చెల్లించుకున్నాడు మునుగోడు నియోజకవర్గ ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరిందని అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. మునుగోడును దత్తత తీసుకున్న మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఉప ఎన్నికల కోసం గత నెల రోజులుగా పార్టీ తరఫున అవిశ్రాంతంగా శ్రమించిన ప్రతీ ఒక్క నాయకునికి కార్యకర్తకి పార్టీ శ్రేణులందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గం మునుగోడులో స్థానికంగా ఉంటూ టీఆర్ఎస్ సుపరిపాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన ఇంఛార్జీలకువారితో వచ్చిన కార్యకర్తలకి నాయకులకి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకారం అందించిన సోషల్ మీడియా వారియర్లకు సైతం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.



### కెసిఆర్ నాయకత్వానికి

## మరోసారి పట్టం

### మునుగోడు ఉపఎన్నిక ఫలితమే దానికి నిదర్శనం

### మేడ్చల్ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షురాలు దుర్గా మాధవి యాదవ్

మునుగోడు ఎలక్షన్స్ లో టిఆర్ఎస్ పార్టీ విజయం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం పట్ల రాష్ట్ర ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసానికి సంకేతం అని అఖిల భారత యాదవ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు మన్య బోయిన దుర్గా మాధవి యాదవ్ అన్నారు . తెలంగాణ ప్రజలు కెసిఆర్ వెన్నంటే ఉన్నారని దానికి ఈ విజయం నిదర్శనం బడుగు బలహీన వర్గాలకు గొల్ల కురుమలకు ఎన్నో పథకాలు తీసుకొచ్చి వాళ్ల జీవన ప్రమాణాలను పెంచారని అన్నారు. గ్రామీణ ప్రాంత వ్యవస్థను మార్చినందుకు మరొకసారి ముఖ్య మంత్రి కేసీఆర్ కూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మాధవి యాదవ్ అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038